వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. సోమవారం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామం నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, బల్క్ మిల్క్ తదితర నిర్మాణ పనులను 95 శాతం పైగా పూర్తయ్యన్నారు. రాజానగరం నియోజకవర్గంలో ఉన్న 24 వ్యవసాయ



సహకార పరపతి సంఘాలన్నిటికీ శాశ్వత ప్రాతిపదికన భవనాలు నిర్మించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే కానవరం, రాపాక, దివాన్ చెరువు సొసైటీ బిల్డింగ్ నిర్మాణాలు పూర్తి చేసుకున్నయని అందులో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కొత్తగా గాడాల, సీతానగరం, నరేంద్రపురం గ్రామాలలో సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులు చేపడుతున్నామని తొందం హైవే అనుసుకుని ఒక రైతు బజార్ ఏర్పాటు చేస్తున్నామని ఆ పనులు దాదాపు పూర్తయ్యాయన్నారు.. రాజానగరం నియోజకవర్గంలో రైతుల సౌకర్యార్థం దాదాపు 20 మల్టీ పర్పస్ గోడౌన్స్ నిర్మాణానికి అవసరమైన చోట అన్నిచర్యలు చేపడుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండలం జడ్పిటిసి కర్రీ నాగేశ్వరావు,మండల కన్వీనర్ ఉల్లి బుజ్జి బాబు, డిఎస్పి కడలి వెంకటేశ్వరరావు, సీఐ పవన్ కుమార్ శ్రీరంగపట్నం సొసైటీ చైర్ పర్సన్ అడపా వెంకట ధర్మరాజు, సర్పంచ్ మద్దాల రమణ, కొండపల్లి దుర్గా రావు,గట్టి వీర ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



చిలకలూరిపేట, ఆగస్టు 8 (యదార్థవాది) : దుర్గి మండలం అడిగొప్పల గ్రామం దేవుని మాన్యం భూములను సాగు చేసుకునే రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ పల్నాడు కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాకు పిడిఎఫ్ ప్రజా సంఘాలు మద్దతు పలికారు. అడిగొప్పల బీసీ మైనార్టీ రైతులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి తదుపరి కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. గతంలో దేవుని మన్యంలో సాగు చేసుకునే ఎస్సీ రైతులకు కొంతమందికి పట్టాలు ఇచ్చి ఉన్నారు. అలాగే బీసీ ముస్లిం మైనార్టీలు, పేద ప్రజలైన రైతు సోదరులకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ని కలిసి విన్నవించుకున్నారు ఈ విషయమై పల్నాడు జిల్లా కలెక్టర్ స్పందించి రైతులందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



## ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్

**అడ్డగూడూర్, ఆగస్టు 8 (యదార్థవాది) :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ. ఆధ్వర్యంలో అడ్డగుడూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సర్వే నిర్వహించడాం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ గతంలో పాఠశాల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ప్రహరీ గోడ నిర్మించక పోవడం దారుణమన్నారు. నూతనంగా ఇంటర్ ప్రారంభించడంతో విద్యార్థులకు సరిపడా క్లాస్ రూమ్స్ లేక విద్యార్థులు కష్టంగా చదువు కొనసాగించడం జరుగుతుంది. తక్షణమే ఇంటర్ కాలేజ్‌ను ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్. ఎఫ్.ఐగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కస్తూర్బా పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పెరిక రాకేష్, రాహుల్, పసల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉపాధి కల్పనే ధ్యేయం: రాగిడి



**ఉప్పల్, ఆగస్టు 8 (యదార్థవాది) :** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని చిల్కానగర్ డివిజన్‌లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరిపే సంతోష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మహిళలందరికీ తమ సొంత కాళ్ల మీద నిలబడే విధంగా ఉపాధి కల్పనకు చేయూతను ఇస్తూ ప్రోత్సహిస్తుండడంతో మహిళలందరూ సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో అనేక మంది మహిళలకు తమ సొంత కాళ్ళ మీద నిలబడే విధంగా మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక ఉపాధి కల్పనలకు కృషి చేస్తున్నట్లు అదే విధంగా మహిళలు ఆర్థికకంగా నిలదొక్కుకునే విధంగా మహిళల కోసం అనేక రకాల కార్యక్రమాలు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో మరెన్నో చేయదంలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కొంపల్లి బాల్‌రాజ్, డివిజన్ మహిళ ప్రెసిడెంట్ రాజ్య లక్ష్మి, రమేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుప్పాల వెంకటేష్, కృష్ణ, మల్లాపూర్ డివిజన్ ఇంఛార్జి వంగేటి సంజీవ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కరిపే సంతోష్, షబ్బీర్, భాను గౌడ్, సాయి బాబా, సాయి గౌడ్, దాసరి కృష్ణ, బోలం లక్ష్మణ్, కావ్య, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలి



**చిలకలూరిపేట, ఆగస్టు 8 (యదార్థవాది) :** ఉపాధ్యాయుల దీర్ఘకాల సమస్యల పరిష్కారంకై ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని యస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు.శ్రీనివాసరావు అన్నారు. ఏపీ జీ ఎల్ ఐ సి.సరండర్ లీవు లు. జీ వో నెంబర్ 117.128 రద్దు చేయాలని 3, 4, 5, తరగతులు విలీనం విరమించు కోవాలన్నారు. సోమవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట పట్టణ శాఖ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం మున్సిపల్ పాఠశాలల్లో నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి వినుకొండ.అక్కయ్య పట్టణ అద్యక్షులు మేకల. కోటేశ్వ రరావు, కార్యదర్శి షేక్ జమీర బాషా. పి.సాగర్ బాబు.ఐ.అంకమ్మరావు. టి.రాజేష్ కే.ఏడుకొండలు . సొంలా నాయక్. అట్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. గత 76 సంవత్సరాలుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్య లపై యస్టీయూ ఉద్యమ కార్యాచరణ చేపట్టి అనేక సమస్యలను పరిష్కరించిందని నేడు ఉపాధ్యాయులు పొందుతున్న అన్ని సౌలభ్యాలు అనేకమంది ఉపాధ్యాయుల పోరాట ఫలితమేనన్నారు. రాష్ట్రప్రభుత్వం మున్సి పల్ ఉపాధ్యాయులకు నెలవారీ పదోన్నతులు కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల పెండింగ్ డీ,ఏ.ల నగదు జాప్యం లేకుండా విడుదల చేయాలన్నారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెండింగ్ ఈ యల్స్. రిటైర్మెంట్ గ్రాట్యుటీ. జీఐయస్ అమౌంట్ మంజూరు చేయాలన్నారు.

# బుడగ జంగాలకు దళిత బంధు వర్తింప చేయాలి




### సీపీఎం అధ్వర్యంలో భారీ నిరసన ధర్నా

**గార్ల, ఆగస్టు 8 (యదార్థవాది) :** పొట్టకూటి కోసం సంచార జీవనం గడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న బుడగ జంగాల కుటుంబాలు అందరికీ దళిత బంధు వర్తింప చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని ముల్కనూరు పంచాయితీలో ఉన్న బేడ బుడగ జంగాల కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం అధ్వర్యంలో సోమవారం స్థానిక మంగపతిరావు భవనం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శనగా వెళ్ళి తహశీల్దారు కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముల్కనూరు పంచాయతీలో ఉన్న గుంపెల్లగూడెం, జంగాల పల్లి,ముల్కనూరు గ్రామాలకు చెందిన సుమారు 300 కుటుంబాలు ఉపాధి అవకాశాలు లేక తరతరాలుగా సంచార జీవితం గడుపుతూ కాలం వెల్లడిస్తున్నారని అన్నారు. గత నాలుగేండ్ల క్రితం నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లు త్వరగా పూర్తి చేసి అర్హులైన వారికి ఇవ్వాలని, నూతన పెన్షన్ లు,రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంచార జీవనంలో భాగంగా గ్రామాలు తిరుగుతున్న క్రమంలో వేధింపులకు గురౌతున్నారని, వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణాల కోసం, విద్యార్థుల పై చదువుల కోసం ఎలాంటి అజ్ఞాలు లేకుండ ఎస్సీ కుల సర్టిఫికెట్ లు జారి ఇవ్వాలని డిమాండ్ చేశారు.జంగాల వాసుల కాలనీలో విద్యుత్, మంచి నీటి సౌకర్యం కల్పించాలని, అంతర్గత రోడ్లు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు రాముకు అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వి.వెంకటేశ్వర్లు, కె.ఈశ్వర్ లింగం, ఆర్ శ్రీను, కుల పెద్దలు పేర్ల చిన్న రాములు, భూతం వీరన్న, ఆర్.సాయిరాం, రమేష్, సమ్మయ్య,వీరన్న, కొండయ్య,రాంబాయి, వెంకట మల్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు చారిత్రక సినిమాలు చూపించాలి



### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, ఆగస్టు 8 (యదార్థవాది) :** జిల్లాలో భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి పొర్లుతున్నందున స్వతంత్ర భారత వాజ్రోత్సవాలలో భాగంగా సినిమా ప్రదర్శనలకు వచ్చే 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు పూర్తి భద్రతతో సినిమా తిలకించేందుకు వాహనాలలో సురక్షితంగా తరలించాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హాలులో "గాంధీ" సినిమా ప్రదర్శన విద్యార్థుల తరలింపుపై రెవిన్యూ, పోలీస్, విద్యా శాఖ అధికారులు, సినిమా థియేటర్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని, విద్యార్థులకు గాంధీ సినిమా వీక్షించేందుకు సినిమా హాలుకు వాహనాలలో తరలించేటప్పుడు పూర్తి భద్రతతో తీసుకోవెళ్లి తిరిగి వారి ఇండ్లకు చేర్పించాలని ఆదేశించారు. ఇందుకు గాను రెవిన్యూ, పోలీస్, విద్యా శాఖ అధికారులను రూట్ ఆఫీసర్లుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని వికారాబాద్, తాండూర్, పరిగి, మార్పల్లి లోని 8 సినిమా థియేటర్లలో ఉదయం 10 నుండి ఒంటి గంట వరకు గాంధీ చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకదేవి, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి, వికారాబాద్, తాండూర్, పరిగి, మార్పల్లి తహసీల్దార్లు, పోలీస్, విద్యాశాఖ అధికారులు, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, సినిమా థియేటర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో నీట మునిగిన ఆసుపత్రి, షాపులు




**దమ్మపేట, ఆగస్టు 8 (యదార్థవాది) :** గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దమ్మపేట మండలంలోని వాగులు చెరువులు పూర్తి స్థాయిలో నిండుకున్నయి, దమ్మపేట మండలంలోని అన్ని చెరువులు కాలువలు నిండి కలవర్టు పైన నుండి ప్రవహించిన వరద నీరు దీనితో కలువ వెంబడి ఇళ్లలో నుండి ప్రవహించిన వరదతో ఇల్లంతా బురద మయంగా మారింది, దీనితో గ్రామస్థలు రోడ్డు దాటేందుకు అనేక ఇబ్బందులు పడ్డారు.

మండలంలోని ముష్టిబండ గ్రామం లోని స్థానిక చెరువు అలుగు వద్ద మట్టిరొడ్డు కొంతమేర దెబ్బతినటంతో పంట పొలలలోనికి చేరిన వరదనీరుచేరింది, దమ్మపేట ప్రభుత్వ పశువైద్యశలలోకి చేరుకున్న వరదనీరు దాదాపు రెండు అడుగుల మేర పూర్తిగా నిండుకున్న ఆసుపత్రి అవరణ పశువైద్య అధికారిని సంప్ర దించగా పైనుండి వస్తున్న వరదనీరు రోడ్ దాటే కాలువ అలుగు చిన్నది గా ఉండటం వలన చెరువు పూర్తిగా నిండటంతో వరదనీరు ఆసుపత్రికి చేరింది, వరదనీరు తగ్గిన వెంటనే ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటుంది అని ఆయన వివరణ ఇచ్చారు. వెంటనే అప్రమత్తమైన దమ్మపేట పంచాయతీ సెక్రటరీ తన సిబ్బంది వర్షంలోనే పారిశుధ్య పనులు చేపట్టారు, కాలువల వెంబడి నిండుకున్న చెత్త చెదారం శుభ్రపరుస్తు ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు దీనితో ఆయనను అందరూ అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికగా స్పందన



**చిలకలూరిపేట, ఆగస్టు 8 (యదార్థవాది) :** జిల్లా పోలీస్ కార్యాలయములో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమములో పాల్గొన్న పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ. సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల సమస్యల గురించి 58 ఫిర్యాదులు రాగా, సదరు ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించమని సంబంధిత డిఎస్పీలకు ఆదేశాలిచ్చిన ఎస్పీ. భార్యాభర్తల సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులలో వాస్తవాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధిక వడ్డీల ఆశచూపుతూ అమాయక ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై దృష్టి సారించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో ఎస్పీతో పాటు సత్తెనపల్లి, దిశా డిఎస్పీలు విజయ భాస్కర్ రెడ్డి, రవిచంద్ర, కమలాకర్‌లు లక్ష్మయ్య, దిశ డిఎస్పీ రవిచంద్రలు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జర్నలిస్టులకు హెల్త్ క్యాంప్

**మేడిపల్లి, ఆగస్టు 8 (యదార్థవాది) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ నెల10 న జర్నలిస్టుల ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు రాఫా డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు పి. వీరయ్య, హెల్త్రాద్రి డైరెక్టర్ సాయికృష్ణ తెలిపారు,తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జర్నలిస్టుల హెల్త్ క్యాంప్ లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జీహెచ్ ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, తీయుడబ్ల్యూజే కార్యదర్శి మారుతి సాగర్, పీర్జాదిగుడా మేయర్ జక్కా వెంకటరెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, 19వార్డ కార్పొరేటర్ సరితా దేవేందర్ గౌడ్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని జర్నలిస్టులందరు హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్టీఐ ఉద్యమ నేత భాస్కర రెడ్డి మృతి



**శ్రీకాకుళం, ఆగస్టు 8 (యదార్థవాది) :** ప్రజా సమస్యలపై వివిధ రూపాల్లో తనదైన శైలిలో పని చేస్తూ మన్ననలు పొందిన సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా కార్యదర్శి పరపతి భాస్కర రెడ్డి(72) అనారోగ్యంతో మరణించారు.సోమవారం ఏకువ జామున శ్రీకాకుళం మెడి కవర్ ఆసుపత్రిలో ఆయన మరణించారు. గార మండలం కళింగపట్నం పంచాయితీ కొన్నాట్ పేట ఆయన స్వగ్రామం.భాస్కర రెడ్డికి భార్య ఉంది. ఆరేళ్ళ క్రితం గుండెకు శస్త్ర చికిత్స జరిగింది. రైతులు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న భూమి, ఇళ్ళు వంటి సమస్యపై నిరంతరం ఆర్టీఐ యాక్ట్ ద్వారా సమాచారం సేకరించి బాధితులకు అండగా ఉండేవారని సహచరులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. సీపీఐ పార్టీ, ఏ.ఐ.టి.యు.సి., డి.హెచ్.పి.ఎస్.సంఘాల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. భాస్కర రెడ్డి మృతికి పలువురు సంతాపం తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని స.హ. చ.రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు, డి.హెచ్. పి.ఎస్.అధ్యక్ష, కార్యదర్శులు పాల పోలారావు, యడ్ల గోపి, ఉపాధ్యక్షులు బలగ రామారావు, ఎం.భాస్కర రావు, కొల్లి దుర్గా రావు, పంచి రెడ్డి అప్పారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, ఏ.ఐ.టి. యు.సి.ముఖ్య సలహాదారు చిక్కాల గోవింద రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



75 ఏళ్ల స్వతంత్ర భారతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర భారత ద్విసప్తహ వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెచ్ఐసీసీ మాదాపూర్ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ద్విసప్తహ వజ్రోత్సవాల్లో జిల్లా ప్రజా పరిషత్ నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ఇతర ప్రజా ప్రతినిధులు, అధికార మహిళా యంత్రాంగంతో కలిసి పాల్గొనడం జరిగింది.

*– శంకర్ పల్లి ఆగస్టు 8 (యదార్థవాది)*



నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు మస్జిదుకు వెళ్లి ఇమామే హుస్సేన్ ఈ మామే హసన్ ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పట్టణ ప్రజలు అందరూ కలసి మెలసి ప్రశాంతంగా మొహరం పండుగను జరుపుకోవాలని సూచించారు.

*– నారాయణపేట ఆగస్టు8 (యదార్థవాది)*

## ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ

### ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిద్దాం



**మల్కాజిగిరి, ఆగస్టు8, (యదార్థవాది):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవాలని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15వ తేది స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఇంటి ఇంటికి జాతీయ జెండా పంపిణీ కార్యక్రమం ఈ నెల 9 వ తేదీ నుంచి 11 తేదీ వరకు నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో ఉప ప్రాజెక్ట్ అధికారి మల్లికార్జున్, డీఈలు లౌక్య, మాధవి, ఏఈలు మధురిమ, దివ్య జ్యోతి, సృజన, శానిటరీ సూపర్వైజర్ నాగరాజు, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ధర్మారం, ఆగస్టు8 (యదార్థవాది):** మల్లాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామం వద్ద ఎదురు ఎదురుగా వస్తున్న కారు,ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి.ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు వస్తుండగా ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకునీ హుటా హుటిన ధర్మారం ఎస్సై ఎం.శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్త అంబులెన్స్ లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన




**కామారెడ్డి, ఆగస్టు8 (యదార్థవాది):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ఎదురుగా విద్యుత్ శాఖ జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్ శాఖను ప్రైవేటీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెడుతున్నందున నిరసన దీక్ష చేపట్టిన దీక్షా శిబిరానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దాత్రిక సత్యం ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ ప్రైవేటీకరణ బిల్లుని ఆపకపోతే కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఉద్యమానికి మా వంతు సహకారం ఉంటుందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పార్లమెంట్లో రేవంత్ రెడ్డి ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి ఎంపీ బిల్లుపై మాట్లాడుతారని మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ నాయకత్వంలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నాలుగు నియోజకవర్గాల్లో ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కైలా శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ధార్థిక సత్యం, గోనే శ్రీనివాస్, ఐరన్ సందీప్, గణేష్ నాయక్, విద్యుత్ శాఖ జేఏసీ నాయకులు బి.బ్రహ్మం,వై. సంపత్ రెడ్డి, ఎస్ ఏ ఓ శ్రీనివాస్, కో కన్వీనర్,డి.ఈ.ఈ అన్ని విభాగాలు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

### తెరాస ప్రభుత్వ నిర్లక్ష్యమే...

# ఎయిర్ పోర్ట్ ఏర్పాటులో జాప్యం

**ఎయిర్ పోర్ట్ కోసం కేంద్రమంత్రికి వినతి పత్రం సమర్పించిన ఎంపీ సోయం బాపూరావు**



**ఆదిలాబాద్, ఆగస్టు8 (యదార్థవాది):** కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రినీ కలిసిన ఎంపీ సోయం బాపురావు, జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్. సోమవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్యను ఎంపీ సోయం బాపు రావు, అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పాయల్ శంకర్ లు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాకు విమానాశ్రయం ఏర్పాటు ముఖ్య విషయమని, జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా అభివృద్ధి ఎంతో జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా వారు ఎయిర్ పోర్టుకు సంభందించి పలు విషయాల గురించి చర్చించారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ నిర్మాణం విషయంలో తెలంగాణ రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. ఇప్పటికైనా ప్రత్యేక చొరవ చూపాలని అయన అన్నారు. ముఖ్యంగా విమానాలు టేక్ ఆఫ్ మరియు ల్యాండింగ్ సమయంలో ఇబ్బందిగా ఉన్న కొన్ని నిర్మాణాలను తొలగించాల్సి ఉంటుందనీ అన్నారు. అలాగే ఏరోడ్రమ్ ను ఆనుకొని అనుకుంటా వైపు వెళుతున్న రోడ్డుకు ప్రత్యామ్నాయంగా సిసిఐ సమీపం నుండి మరో రహదారి నిర్మించాల్సి ఉంటుందని కేంద్రమంత్రి తెలిపారు. అలాగే ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి162 ఏకరాల భూమి అదనంగా అవసరం అవుతుందని మంత్రి తెలిపారు. ఏటీఆర్ నిర్మాణానికి రక్షణ శాఖ నుండి కావలసిన అనుమతులు కేంద్రం తీసుకుంటుందని అన్నారు. అందుకు దాదాపు 250 కోట్లవరకు ఖర్చు అవుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కావలసిన భూసేకరణ, దారి మళ్లింపు అవరోధాలుగా ఉండే నిర్మాణాల విషయంలో సత్వరమే స్పందిస్తే నిర్మాణాల పనులు ప్రారంభమవుతాయన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయంలో మరో లేఖ రాయనున్నట్టు కేంద్ర మంత్రి తమకు వివరించినట్టు పాయల్ శంకర్ తెలిపారు. జిల్లా టీ ఆర్ ఎస్ నాయకులు రాజకీయాలను పక్కనబెట్టి జిల్లా అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎంపి సోయం బాపురావు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ లు కోరారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్ ను నియమించండి



**అల్వాల్, ఆగస్టు8, (యదార్థవాది):** అల్వాల్ సర్కిల్ పరిధిలో ని ఐజి చార్జి దగ్గర్లో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ లేక పోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే వర్షా కాలం, ఇటీవల వర్షాలు కూడా బాగా కురుస్తున్నాయి. జన సంచారం అధికంగా ఉండే రోడ్డు మార్గంలో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ లేక పోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా సెలవు రోజుల్లో ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ జాడ కానరావడం లేదు. దీంతో స్థానికులే ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తూ వాహనాలను ఆపుతూ ఎవరికి ఇబ్బంది కలగకుండా, వాటిని సరైన దారిలో పంపించు కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇటీవల ప్రధాన రహదారిపై గతంలో కన్నా ట్రాఫిక్ రద్దీ రెట్టింపు అ యింది. అయితే అదే స్థాయిలో ఉండాల్సిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సరిగ్గా లేక పోవడంతో ఓ వైపు వాహన దారులతో పాటు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్ సమయంలో వచ్చి పోయే వాహనాలకు నియంత్రణ కరువైంది. దీంతో ఈ ప్రధాన మార్గంలో వాహనాల రాక పోకలు ఇష్టారీతి గా కొనసాగు తున్నాయి. ఈ మార్గంలో రోడ్డు దాటాలన్నా పాదచారులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రోడ్డు దాటాల్సి వస్తుంది. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో కూడా కనీసం ట్రాఫిక్ కానిస్టేబుల్ లేకపోవ దంతో వాహనాలు ఇష్టారీతితో పరిస్థితి చేయి జారి పోతుంది. గతంలో ఇక్కడ పలు రోడ్డు ప్రమాదాలు జరిగాయని స్థానికులు తెలిపారు. ఇక్కడ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైన చోట ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఏర్పాటు చేసి, ప్రమాదాల ని వారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

# మొహరం బందోబస్తుకు పకడ్బందీ ఏర్పాట్లు



**నారాయణపేట ఆగస్టు8 (యదార్థ వాది):** నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో మొహరం పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ సీతయ్య తెలిపారు. సోమవారం ఉట్కూరుకు మొహరం పండుగ బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బందోబస్తు కు సంబంధించి భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. బందోబస్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ, ప్రజా క్షేమం కోసం డ్యూటీలో ఉన్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమకు అప్పగించిన విధులను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది సంయమనం పాటించాలని ఓపికతో తమకి అప్పగించిన విధులను నిర్వర్తించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ను అంతరాయం కలగకుండా ట్రాఫిక్ను డైవర్ట్ చేయాలని సూచించారు. పోలీస్ అధికారులకు సెక్టార్ వైజ్ గా, తమకు కేటాయించిన ప్లేస్లో ఉండి విధులు నిర్వర్తించాలి అని డ్యూటీ అయిపోయిన తర్వాత పై అధికారుల నుండి ఉత్తర్వులు వచ్చేంత వరకు తమకు కేటాయించిన ప్లేస్ నుండి వెళ్లరాదని సూచించారు. పీర్ల ఊరేగింపు సమయంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఊరేగింపు సాగుతున్నప్పుడు పరిసర ప్రాంతాలపై జాగ్రత్తగా నిఘా ఉంచాలని తెలిపారు. ర్యాలీ నిర్వహించే సమయంలో కమాంట్ కంట్రోల్ నుండి సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ బందోబస్తులో డి.ఎస్.పి సి ఐ లు-3, ఎస్ ఐ లు10, ఏ ఎస్ ఐ లు 136, మొత్తం 150 వరకు బందోబస్తు లో పాల్గొంటారని సిఐ తెలిపారు.

### జన సైనికులను...

# రెచ్చగొడుతున్న వైసిపి మంత్రులు

- **మంత్రి రోజా క్షమాపణ చెప్పాలి**
- **మేము పిల్ల వెధవలమైతే - మీరు పెద్ద వెధవలా...!**




**తిరుపతి ఆగస్టు8 (యదార్థవాది):** వైసిపిఎంపీ గోరంట్ల మాధవ్ విషయంపై ఆదివారం మంత్రులు రోజా పెద్దిరెడ్డి తమ జనసైనికులను పిల్ల వెధవలని రెచ్చగొట్టే , వ్యాఖ్యలు చేశారని జనసేన నేతలు తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిని, కీర్తన, అమృత, సుమన్ బాబు,లక్ష్మి, కోకిల లతో కలిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా కిరణ్ మీడియాతో మాట్లాడుతూ తాము పిల్ల వెదవలు అయితే వైసిపి వారు పెద్ద వెధవలని విమర్శించారు, వెంటనే మంత్రి రోజా జనసైనికులకు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో రోజా గుట్టు రట్టు చేస్తామని హెచ్చరించారు. సినిమాల్లో ఐరన్ లెగ్ అని రోజాను పక్కన పెట్టారన్నారు, జబర్దస్త్ లో అవకాశాలు లేవని, అలాంటప్పుడు రోజా కొన్న బెంజ్ కారు అక్రమార్జనేనని ఆరోపించారు. టూరిజం శాఖ మంత్రి గా తిరుమలకు మాత్రమే పరిమితం చేసుకున్న రోజా కు సక్రమార్జన ఎలా వస్తుందని ఎద్దేవా చేశారు. మా జనసేనాని పవన్ కళ్యాణ్ మొదటి రోజు మొదటి షో కలెక్షన్ రోజా 150 చిత్రాల కలెక్షన్ కి సమానం అని గుర్తు చేశారు. మా జన సైనికులను విమర్శిస్తే చిత్తూరు జిల్లాలో తిరుపతి లో రోజాను తిరిగనివ్వమని, మీరు అన్న పిల్ల వెధవల సత్తా చూస్తారని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వజ్రోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



**ఉప్పల్, ఆగస్టు8 (యదార్థవాది):** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 రోజులపాటు ఘనంగా నిర్వహించనున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలను హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గారు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల జీవితాల్లో వెలుగులు : ఎమ్మెల్యే బేతి



**హబ్సిగూడ, ఆగస్టు8 (యదార్థవాది):** దళిత బంధువు పథకం ద్వారా హబ్సిగూడకు చెందిన గ్యాదరి యాదమ్మకు మంజూరైన మినీ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ దళిత బంధు పథకం మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, హబ్సిగూడ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బి.వి చారి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి, నాయకులు యాకాంతరావు, అక్బర్, హరీష్, అద్వైత్ రెడ్డి, ధనలక్ష్మి, భాగ్యరేఖ, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు యాదమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆజాదికా గౌరవ యాత్రను విజయవంతం చేయాలి

### టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్



**తాండూరు ఆగస్టు8 (యదార్థవాది):** స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినా శుభ సందర్భమున టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఆజాదికా గౌరవ యాత్ర మంగళవారం నుండి ప్రారంభించడం జరుగుతుందని, తాండూరు పట్టణ కేంద్రం నుండి కోడంగల్ వరకు పాదయాత్ర కొనసాగుతుందని, అక్కడినుండి పరిగి వరకు పాదయాత్ర కొనసాగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, మాజీమంత్రి ప్రసాద్ కుమార్, జిల్లా నాయకులు రానున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

## పౌష్టికాహారం తోనే ఆరోగ్యం

### డాక్టర్ సారా మస్ రూర్



**తాండూరు ఆగస్టు8 (యదార్థవాది):** గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పౌష్టికారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండి పండింటి శిశువుకు జన్మనిస్తారని వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సారా మస్ గర్భిణీ స్త్రీలకు సూచించారు. బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గా గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ ను పురస్కరించుకొని సోమవారం వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సారా మస్ రూర్ 30 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు విస్తరంగా కురుస్తున్నాయి. కావున కాలానుగుణ వ్యాధుల బారిన పడకుండా అత్యంత జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. కలుషిత నీరు, కలుషిత ఆహారం తీసుకుంటే వర్షాకాలంలో పలు వ్యాధుల సంభవించే ఆస్కారం ఉందని తెలిపారు. కాచి చల్లార్చిన నీరు త్రాగడం, వేడివేడి ఆహార పదార్థాలను భుజించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య క్షేత్రస్థాయి పర్యవేక్షణ అధికారిణి అమృత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఇంటింటికి జాతీయ పతకాలు



**ఆదిలాబాద్, ఆగస్టు8 (యదార్థవాది):** స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో భాగంగా ఇంటింటికి జాతీయ పతకాలను అందజేయడం జరుగుతుందని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయడానికి జిల్లాకు 2 లక్షల జెండాలను కేటాయించడం జరిగిందని, జిల్లాలోని 18 మండలాలు, ఒక మున్సిపాలిటీ కి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఇంటిపై ఈ నెల 13 నుండి 15 వ తేదీ వరకు జెండా ఎగురవేసే నియమ నిబంధనల ప్రకారం ఒక ఆవిష్కరణ చేయాలనీ గృహ యజమానులను కలక్టర్ కోరారు. ఈ సందర్భంలో పతాకాలను కలెక్టర్ పరిశీలించారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
E-mail: yaadharthavaadhi@gmail.com TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.